



మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 24 - ఏప్రిల్ - 2026

4 పేజీలు




# సత్యనారాయణపురం ప్రాంతంలో వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడి.

- ఒక మహిళతో పాటు ఇద్దరు వ్యక్తులు అదుపులోకి.
- ఒక బాలికను రక్షించి వైద్య పరీక్షలకు తరలింపు.
- నగదు, ఇతర వస్తువుల స్వాధీనం కేసు నమోదు.



**తిరుపతి క్రైమ్, ఏప్రిల్ 23,మనం న్యూస్** :తిరుపతి పట్టణంలో అసాంఘిక కార్యకలాపాల నివారణలో భాగంగా అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యనారాయణపురం ప్రాంతంలో వ్యభిచారం నిర్వహణ జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు, గురువారం ఉదయం అలిపిరి పోలీసులు ప్రత్యేక దాడి నిర్వహించారు.పోలీసులు ఒక నివాస గృహంపై సోదాలు నిర్వహించగా, అక్కడ వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నట్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా ఒక మహిళ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు బయటపడగా, అక్కడికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాడి సమయంలో ఒక బాలికను రక్షించి, ఆమెను సురక్షితంగా వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలంలో నగదు మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై అలిపిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, బి ఎన్ ఎస్ సంబంధిత సెక్షన్లు, అనైతిక వ్యభిచార నిరోధక చట్టం, మరియు బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు, కేసు దర్యాప్తు కొనసాగుతోంది అని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, “జిల్లాలో వ్యభిచారం, మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాలపై పోలీస్ శాఖ జీరో టాలరెన్స్ విధానంతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా బాలల రక్షణకు సంబంధించిన కేసుల్లో మరింత కఠినంగా వ్యవహరిస్తాము. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాము ,” ఇలాంటి ఘటనలను ఉపేక్షించేది లేదని తెలిపారు.

## ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో ఐదవ తరగతి
# విద్యార్థులకు ఘనంగా సెండ్ ఆఫ్ కార్యక్రమం

**11 క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్**




**కుప్పం ఏప్రిల్23 మనం న్యూస్ :** కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు ఘనంగా సెండ్ ఆఫ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రాథమిక విద్య జీవితానికి బలమైన పునాది అని, ఈ దశలో నేర్చుకున్న విలువలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలుస్తూ వారికి అందిస్తున్న సేవలను అభినందించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ రోజా మదన్ వైస్ చైర్మన్ మహేష్ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ కో క్లస్టర్ తిరుమగల్ యూనిట్ ఇంచార్జ్ ముఖేష్ కో యూనిట్ వరదరాజులు ఎక్స్ ఎం పి టి సి కృష్ణ పార్టీ ప్రెసిడెంట్ లోకేష్ బూత్ ఇంచార్జ్ మోహన్ స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణప్ప ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# పని చేసేవాడు సేవకుడు--పని చేయించేవాడు నాయకుడు:!

## పీఎం సూర్య ఘర్ ప్రజలకు ఒక వరం
## మంత్రి గొట్టిపాటి రవికుమార్



**పూతలపట్టు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** పనిచేసేవాడు సేవకుడు పని చేయించేవాడు నాయకుడు అలాంటి కోవకు చెందిన వ్యక్తి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అని రాష్ట్ర ఇంధన వనరుల శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు పూతలపట్టు మండలం ఆకనాం బట్టు దళితవాడలో పిఎం సూర్యగర్ ముక్త బిజలి యోజన అభివృద్ధి పథకాన్ని ఆయన గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు విద్యుత్ భారం పడకూడదని ఉదేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో ఆలోచించే కేంద్రప్రభుత్వం తో మాట్లాడి పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు అనంతరం పార్లమెంటు సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు మాట్లాడుతూ నీటి ద్వారా బొగ్గుద్వారా మనం కరెంటు ఉత్పత్తి చేసుకుంటున్నామని ఇప్పుడు అలాంటి సమస్యలు ఎదుర కాకుండా మన ఇంటి మిద్దెపైనే సోలార్ ప్యానల్ పెట్టుకొని కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చని అన్నారు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ ఆకనాం బట్ట దళిత వాడలొ ప్రస్తుతం 102 గృహాలకు సోలార్ ప్యానల్ అమర్చడం జరిగిందన్నారు అందులకు కోటి30 లక్షలు రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు పంచాయతీ మొత్తం రెండు కోట్ల 17 లక్షల రూపాయలు ఖర్చవుతుంది అని తెలియజేశారు పూతలపట్టు మండలానికి 34 కోట్ల మూడుల రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తుందని ఆయన తెలియజేశారు ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా 172 కోట్లు నియోజకవర్గ మొత్తం ఖర్చు పెట్టడం జరిగిందన్నారు అదేవిధంగా నియోజకవర్గంలో 461 కుటుంబాలకు 54 కోట్ల రూపాయలు ఖర్చు చేసి సోలార్ ప్యానలు అమర్చడం జరుగుతుందన్నారు ప్రస్తుతం 252 విద్యుత్ వినియోగదారులకు నియోజకవర్గంలో 21 వేలమంది ఉన్నారని అదేవిధంగా సబ్ స్టేషన్లు కావాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన మంత్రి సంబంధించిన స్థలం కేటాయిస్తే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ కాణిపాకం ఆలయ చైర్మన్ మణి నాయుడు ఏపీ సి డి సి ఎల్ సి ఎం డి శివశంకర్ ఎస్సీ అమర్ బాబు డిఈ ముని చంద్ర ఎమ్మార్వో రమేష్ బాబు, ఎంపీడీవో నాగరాజ్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి టీఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు యువరాజుల నాయుడు గంగారపు గోపి గుంటూరు మురళి సింగల్ విండో అధ్యక్షుడు జగన్నాథం ఇంద్రసేన నాయుడు ఎంపీపీ కుమారి కొత్తకోట బాబురావు గుంటూరు మురళి జిల్లా పార్టీ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి జనరల్ సెక్రెటరీ కూటమి బిజెపి పార్టీ మండల కన్వీనర్ ప్రసాదు జనసేన పార్టీ మండల అధ్యక్షులు మనోహర్ వ్యవసాయ అధికారిని మధురవాణి ఏపీవో సంధ్యారాణి ఏపిఎం సింగన్న మండల విద్యాశాఖ ఏఈ నరసింహులు నియోజకవర్గ కన్వీనర్ లో మొరార్జీ యాదవ్ హరిబాబు వెంకటేశ్వర ప్రసాద్ ధరణి గిరిధర్ రామూర్తి నాయుడు ఎంబీఐ లోకేష్ దేవా బుల్లి తదితర నాయకులు సంబంధించిన అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విభేదాలు వీడండి అభివృద్ధికి సహకరించండి..
# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన.. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్ పురం ఏప్రిల్ 23 మనం న్యూస్..** . గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో విభేదాలు వీడండి అభివృద్ధికి సహకరించండి అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు గురువారం గంగాధర్ నెల్లూరు మండలం ఎస్ఆర్ పురం మండలం కార్వేటి నగర్ మండలాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అందించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి నేను మాటిచ్చాను నావల్ల మీకేమి ఇబ్బంది రాదు నేను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో అందరితో కలిసి పోతాను ఏ ఆటంకం కలిగించెను అందరూ కలిసి వస్తే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు...నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత కార్యకర్తలదే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో నాలుగు కోట్ల పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించాం..అనవసరంగా సోషల్ మీడియాలో యూట్యూబ్లో తప్పుడు కథనాలు రాస్తే కఠినంగా చర్యలు ఉంటాయి అని తెలిపారు..కుప్పం తర్వాత గంగాధర్ నెల్లూరు నియోజకవర్గమే అత్యధికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం ప్రతి గ్రామంలో పైపులైన్లు సిమెంట్ రోడ్లు డ్రైనేజ్ వంటి పనులు చేస్తున్నాం 30 సంవత్సరాలగా ఏ అభివృద్ధి లేని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ నికి 1000 కోట్లతో పరిశ్రమ తీసుకువస్తున్నాం ఎస్సీ ఎమ్మెల్యేలపై కొంతమంది తప్పు దోవ పట్టిస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు ఎస్సీలను అనగదొక్కే కార్యక్రమాలు చేస్తే ఊరుకోను అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు బీజేపీ ఇన్చార్జ్ రాజేంద్రన్ సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు జయరాజ్ మాజీ సర్పంచ్ కుప్పయ్య జలేంద్ర నాయుడు బాలాజీ నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు సిద్దయ్య శెట్టి యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి, గల్లా రాజ్ కుమార్, వంశీ డిల్లి బాబు లోకయ్య వరదయ్య కుప్పయ్య మనీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఫిజియో బీస్ట్- 2026 లో
# స్విమ్స్ ఫ్యాకల్టీ, విద్యార్థులకు అవార్డులు

**అభినందించిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డావ ఆర్.వి.కుమార్**



**తిరుపతి, ఏప్రిల్ 23, మనం న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి కళాశాల నుంచి కొయంబత్తూరు నెహ్రూ కాలేజ్ ఆఫ్ ఫిజయోథెరపీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఫిజియో బీస్ట్-2026 అనే ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ ఇంటర్- కాలేజియేట్ మీట్ మరియు సి.ఎం.ఇ. కార్యక్రమానికి తిరుపతి స్విమ్స్- ఫిజియోథెరపి కళాశాల నుంచి 35 మంది పాల్గొనట్లు స్విమ్స్ మెడికల్ సూపరిటెండెంట్ డావ రామ్ తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డావ సి.శాంతి సి.ఎం.ఇ.లో ఫిజికల్ అక్టివిటీ ఆన్ ఇమ్యూన్ హెల్త్ పై పేపర్ ప్రజెంటేషన్ చేశారు. వారికి అకడమిక్ ల్యూమినరీ అవార్డు మరియు రిసోర్సు పర్సన్‌గా అవార్డు బహుకరించారు. స్విమ్స్ నందు పి.హెచ్‌డి స్కాలర్ ఇన్ ఆర్థోపెడిక్స్ ఫిజియోథెరపి అభ్యసిస్తున్న యం.చందు “ఎఫికసి ఆఫ్ మయోఫెషియల్ రిలీజ్ అండ్ అల్ట్రాసౌండ్ ఆన్ పెయిన్, రేంజ్ ఆఫ్ మోషన్, డిజబులిటీ ఇన్ ట్రిగ్గర్ పాయింట్స్ ఆఫ్ అప్పర్ ట్రపిజియస్ మజిల్ అమాంగ్ సబ్జెక్ట్స్ విత్ మెకానికల్ నెక్ పెయిన్” అనే అంశంపై పేపర్ ప్రజెంటేషన్ నిర్వహించి మొదటి బహుమతి మరియు సర్టిఫికేట్ అందుకున్నారు. బి.పి.టి. ద్వితియ సంవత్సరం చదువుతున్న కె.మాధురి వింగ్స్ ఆఫ్ సక్సెస్ అవార్డు గెలుపొందారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డావ ఆర్.వి.కుమార్ , ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ డావ కె.మాధవి గురువారం అసిస్టెంట్ ప్రొఫెసర్ డావ సి.శాంతి, పి.హెచ్.డి. స్కాలర్ ఇన్ ఆర్థోపెడిక్స్ యం.చందు మరియు కె.మాధురి ని అభినందించారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతీ ఆలయం వద్ద ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు - టిటిడి




**తిరుపతి, ఏప్రిల్ 23,మనం న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స కేంద్రాన్ని గురువారం ప్రత్యేక పూజలతో టిటిడి ప్రారంభించింది. ఆలయానికి రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఆలయ సమీపంలోనే ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ ప్రథమ చికిత్స కేంద్రం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వైద్య సేవలు అందిస్తారు. ఈ కేంద్రం ద్వారా భక్తులకు మరియు తిరుచానూరులో పనిచేసే సిబ్బందికి తక్షణ వైద్య సేవలు, ఫస్ట్ ఎయిడ్, సాధారణ చికిత్సలు అందిస్తారు. చిన్నపాటి అనారోగ్యాలు, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి, అవసరమైతే ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించే ముందు రోగులను స్థిరపరిచే సేవలు అందించనుంది.ఈ కార్యక్రమంలో సీఎంవో డా.బి. కుసుమకుమారి, వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మార్చి 28, మనం న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురు వారం వేకువ జామున తోమాల సేవలో మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి రాజేంద్ర శుక్ల, బాలీవుడ్ నటుడు వివేక్ ఓబ్రాయి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు,వీఐపీ విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,కర్ణాటక బిజెపి ఎంపీ తేజస్వి సూర్య,దువ్వాడ శ్రీనివాస్,మాధురి,తెలంగాణ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు,తమిళ నటుడు జయం రవి వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## కురుడిమలే గణేశ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్** : కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా సమీపంలో గల ఎంతో ప్రసిద్ధిగాంచిన 14 అడుగుల కురుడిమలే గణేశ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. పురాణాల ప్రకారం త్రిమూర్తులు కలిసి ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారని విశ్వాసం. శ్రీరాములు, పాండవులు స్వామి వారిని పూజించినట్లు స్థల పురాణం చెబుతుంది. రాష్ట్ర ప్రజలకు ఎలాంటి కష్టాలు లేకుండా అభివృద్ధి సంక్షేమ ఎప్పటికీ అందాలని, అలా ప్రజలు సంతోషంగా ఉండాలంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎల్లప్పుడు ఉండాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది. ఇంతటి గొప్ప ఆలయంలో స్వామి వారిని దర్శించుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది.

## చెక్కునత్తం పంచాయతీ లో టాటా సంజీవని పై అవగాహన కార్యక్రమంలో
## మండల పార్టీ అధ్యక్షులు, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్, నడుమూరు మాజీ సర్పంచ్




**కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పైలట్ ప్రాజెక్టుగా కుప్పం నియోజకవర్గంలో టాటా వారి ఆధ్వర్యంలో “సంజీవని ”డి ఐ ఎన్ సి డిజిటల్ నర్వ్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. చెక్కునత్తం పంచాయతీ లో జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విస్తరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు మారుమూల గ్రామాలలో సైతం టాటా పై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించాను. “ఆరోగ్యమే మహాభాగ్యం” అనే నినాదంతో ముందుజాగ్రత్తగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు టాటాసంజీవని ద్వారా రక్త పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు కనక రాజు బీరప్ప వెంకటాచలం బాలు వినోద్ రామప్ప శరవణ రామస్వామి రమేష్, పలని పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది ఆశా వర్కర్లు సిబ్బంది ఏ ఎన్ ఎం కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహా మునీశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న గురజాల చెన్నకేశవులు నాయుడు



**గుడిపాల ఏప్రిల్ 23 మనం న్యూస్ :** గుడిపాల మండలం లోని గొల్లమడుగు గ్రామంలో నిర్వహించిన శ్రీ మహా మునీశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి, జిజేయం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీ గురజాల చెన్నకేశవులు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు, స్థానిక తెదేపా మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడ ప్రత్యేక తనిఖీ బృందం ఆకస్మిక తనిఖీ నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తప్పవు





**కుప్పం ఏప్రిల్23 మనం న్యూస్** :కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ప్రత్యేక తనిఖీ బృందం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, తహశీల్దారు కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు మరియు గ్రామాల్లో పారిశుధ్యం, త్రాగునీటి నిర్వహణపై ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తోంది. ఈ తనిఖీల్లో ప్రభుత్వ విధుల పట్ల నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని కడ అధికారులు హెచ్చరించారు. ఈ క్రమంలో,గురువారం కుప్పం ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో విధులకు సమయానికి హాజరుకాని సిబ్బందికి హెచ్చరికలు జారీ చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే, గుడిపల్లి మండలంలోని గ్రామ సచివాలయంలో రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం గమనించి, సంబంధిత అధికారులకు వెంటనే రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించేందుకు గడువు ఇచ్చారు. లేనిపక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనికి సంబంధించి పంచాయతీ అభివృద్ధి అధికారికి నోటీసు జారీ చేయబడింది. మరియు, శాంతిపురం మండలం కర్లగట్ట గ్రామంలో మధ్యాహ్న భోజన పథకాన్ని కడ ప్రత్యేక తనిఖీ బృందం తనిఖీ చేసి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేసింది. ప్రభుత్వ సిబ్బంది అందరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్, ఐఏఎస్ స్పష్టం చేశారు.

## కాణిపాకనిత్య అన్నదానం పథకాన్నిపరిశీలించిన ఈవో పెంచల కిషోర్



**పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 23 మనం న్యూస్** :శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నిత్య అన్నదాన పథకాన్ని గురువారం ఆలయ ఈవో అకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం అన్నదానంలో రుచిని పరిశీలించారు, భోజనం రుచిని భక్తులను అడిగి తెలుసుకున్నారు, పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు, అన్నదానంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈ హాఓ లు హరి మాధవరెడ్డి, ప్రసాద్, ఏ ఈ శివాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం లో నూతన వరుడు పోగొట్టుకున్న బంగారు చైన్ అప్పగింత



**పూతలపట్టు కాణిపాకం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ఆలయమునకు దర్శనార్థమై విచ్చేసిన నూతన వరుడు పోగొట్టుకున్న చైను ఆయనకి అప్పగించారు మధ్యాహ్నం నూతన వధూవరులు ఆలయంలో స్వామివారి దర్శనార్థమై విచ్చేసిన క్రమంలో గొల్లపల్లి, దామలచెరువు, చెందిన వరుడు భాను ప్రకాష్ సుమారు 2 సవరాలు చైనా ఆలయంలో జారిపడింది హోంగార్డ్ వేణు కి ఆలయంలోపల దొరికింది హోంగార్డ్ ఆలయ ఏఈవో రవీంద్రబాబు అందజేశారు, పోగొట్టుకున్న వారు కార్యాలయాన్ని సంప్రదించగా సీసీ కెమెరాలు చూసి పోగొట్టుకున్న భక్తుడుకి అందజేశారు, ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ ఇంచార్జ్ వినాయక తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మరాజపురం టివి" సినిమా డైరెక్టర్ మరియు వారి బృందం

### తిరుపతి గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్



**కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్** : కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, తిమ్మరాజపురం గ్రామానికి చెందిన "తిమ్మరాజ పురం టివి" సినిమా డైరెక్టర్ మరియు వారి బృందం సినిమా విజయవంతం కావడంతో మన కుప్పం గంగమ్మ గుడిని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. వారిని ఆత్మీయంగా అభినందించడంతో పాటు వారి టీమ్‌ను సన్మానించడం జరిగింది. కుప్పం యువత చూపిస్తున్న ప్రతిభ, ఉత్సాహం, కళాపై ఆసక్తి ఎంతో అభినందనీయం. ఇలాంటి స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము. వారి బృందం భవిష్యత్తులో ఇంకా మంచి సినిమాలు రూపొందించి మరింత ఖ్యాతి పొందాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# జిల్లా వ్యాప్తంగా విసిబుల్ పోలీసింగ్ బలోపేతం.

- డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ.
- అసాంఘిక కార్యకలాపాలపై కట్టుదిట్టమైన నిఘా.
- విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహణ.
- ప్రజల భద్రతకు ప్రత్యేక చర్యలు అమలు.



**తిరుపతి, ఏప్రిల్ 23, మనం న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్ చేపడుతున్నారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం మరియు నేరాలను నిరోధించడం ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కీలక ప్రాంతాలు, రద్దీ ప్రదేశాలు మరియు సున్నిత ప్రాంతాల్లో పోలీసులు పహారా బలోపేతం చేసి, అనుమానాస్పద వ్యక్తులు మరియు కార్యకలాపాలపై కఠినంగా నిఘా ఉంచుతున్నారు. అదేవిధంగా, జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వాహనాలు, పత్రాలు లేని వాహనాలు మరియు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. పై నుంచి పరిస్థితులను గమనిస్తూ, ఎటువంటి అసాంఘిక లేదా అనుమానాస్పద కార్యకలాపాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల భద్రతే ప్రధాన ధ్యేయంగా తిరుపతి జిల్లా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తూ, శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 నెంబర్‌కు సమాచారం అందిస్తే తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.

## పొన్నాంగూరు లో ఎంపీపీ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకా కార్యక్రమం





**కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** కుప్పం మండలం సంబంధించి మల్లానూరు పంచాయతీ పొన్నంగూరు ఎం పి పి లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా, సాంస్కృతిక విలువలను ప్రతిబింబిస్తూ అతి వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు ప్రియా మేడం మాట్లాడుతూ, విద్య అనేది పిల్లల జీవితాన్ని మార్చే శక్తి అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ, వారు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఎంపీ ప్రకాష్ మాట్లాడుతూ, విద్యతో పాటు నైతిక విలువలు, బాధ్యతా భావం ప్రతి విద్యార్థిలో ఉండాలని, అదే నిజమైన విద్య అని తెలిపారు. గ్రామీణ విద్యాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, తల్లిదండ్రులు పిల్లల చదువుపై మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మంచి అలవాట్లు అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త బాలాజీ, ఉపాధ్యాయులు మహేశ్వరి మేడం, పవన్ కుమార్ సార్, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కారు ఢీకొని ద్విచక్ర వాహనదారునికి గాయాలు



**పూతలపట్టు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** కారు ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదానికి గాయాలైన సంఘటన గురువారం పూతలపట్టు హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్న కాణిపాకం ఆర్చి వద్ద ఈ సంఘటనజరిగింద స్థానికుల కథనం మేరకు.. బైక్ రోడ్డు దాటుతున్న సమయంలో కారు ఢీకొని బైక్ లో ప్రయాణిస్తున్న వారికి గాయాలయింది. కారులో ప్రయాణిస్తున్న ఘటన స్థలంలో కార్ ఆపకుండా పోలీస్ స్టేషన్లో ఆపారు. వెనకే వస్తున్నా కర్ణాటక ఆర్టీసీ బస్ రోడ్డుపై పడిన వారిని తప్పించడానికి పొలంలోకి దూసుకెళ్లింది. బస్సులో ప్రయాణిస్తున్న వారికి ప్రమాదం తప్పింది.

## సురుటుపల్లి ఆలయ సిబ్బందికి యూనిఫామ్ పంపిణీ చేసిన చైర్మన్ : డి . పద్మనాభ రాజు



**పిచ్చాటూరు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలసిన పల్లి కొండేశ్వర స్వామి ఆలయ సిబ్బందికి బుధవారం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పద్మనాభ రాజు చేతుల మీదుగా యూనిఫామ్ దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ సిబ్బంది సామాన్య భక్తుల సేవే పరమావధిగా భావించి వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా స్వామి దర్శన ఏర్పాట్లు చేయాలని అనంతరం మధ్యాహ్నం పూట ప్రతి ఒక్కరికి రుచికరమైన భోజనాన్ని అన్నదాన సత్రం నందు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవో లతా ఆలయ పూజారులు, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు .

## కుప్పం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి హరీష్‌కు లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం




**కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** అంతర్జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొననున్న కుప్పం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి హరీష్‌కు లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసింది. ఈ కార్యక్రమం డా. వై.సి. జేమ్స్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, కుప్పంలో నిర్వహించబడింది. హరీష్ త్వరలో విజయవాడలో ఈ నెల 26వ తేదీన జరగనున్న ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ ఎఫ్ ఐ డి ఈ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నాడు. గతంలో ఆయన ఆల్ ఇండియా సౌత్ జోన్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌లో విజయం సాధించి ప్రతిభ చాటుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణరావు మాట్లాడుతూ, హరీష్ వంటి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహం ఎంతో అవసరమని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్, సెక్రటరీ శివ తేవర్, డైరెక్టర్లు సెల్వం, జయరామ్ నాయుడు మాట్లాడుతూ హరీష్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీలు సయ్యద్ హుస్సేన్, ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, లెక్చరర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సింగల్ విండో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీమోహన్



**పూతలపట్టు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** పూతలపట్టు మండలం సింగల్ విండో కార్యాలయాన్ని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళి మోహన్ గురువారం ప్రారంభించారు గతంలో ఉన్న సింగల్ విండో భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పూతలపట్టు సచివాలయం టుకు నిర్మించిన కొత్త భవనానకి పాత భవనంలో ఉన్న సింగల్ విండో కార్యాలయాన్ని అక్కడికి మార్చారు ఆ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి అధ్యక్షులు పూతలపట్టు జగన్నాథం పూతలపట్టు సింగల్ విండో డైరెక్టర్ వెంకటేష్ఎర్ర చెరువుపల్లి సింగల్ అధ్యక్షులు ఇంద్రసేనా నాయుడు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు యువరాజుల నాయుడు గంగారపు గోపి చంద్రమౌళి గుంటూరు మురళి ఎల్ బి ఐ లోకేష్ మునిరాజా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ నియోజకవర్గ కన్వీనర్లు ధరణి వెంకటేశ్వర్లు చౌదరి మురారి గౌడుగు చింత దాము ఏకాంబరం రామ్మూర్తి నాయుడు బూసిపల్లి దాము కొత్తకోట బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కుప్పం హార్టికల్చర్ కార్యాలయంలో రైతులకు మ్యాంగో కవర్లను పంపిణీ కార్యక్రమం

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్,పి కె ఎం ఉడా చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్



**కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్** : రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురువారం కుప్పం హార్టికల్చర్ కార్యాలయంలో రైతులకు మ్యాంగో కవర్లను పంపిణీ కార్యక్రమం జరిగింది. మామిడి పండ్లను పురుగులు, పక్షులు మరియు వాతావరణ ప్రభావాల నుంచి రక్షించేందుకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో రైతుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. ముఖ్యంగా హంద్రీ-నీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం ప్రాంతానికి నీరు అందడం రైతులకు ఎంతో మేలు చేసింది అని తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, కడాఅడ్వైజర్ సభ్యులు వెంకటేష్, 11 క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో ఉపాధి అవకాశాల విస్తరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్,పి కె ఎం ఉడా చైర్మన్








**కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పంలో ఉపాధి అవకాశాల విస్తరణ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం నియోజకవర్గంలో నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి కల్పించే లక్ష్యంతో పరిశ్రమలను తీసుకురావడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక కడ కార్యాలయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ మరియు "ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు" అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పలు సంస్థల ప్రతినిధులు హాజరై, కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారు. ప్రభుత్వం తరపున మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా కృషి కొనసాగుతోంది ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమకుమార్,. రాష్ట్ర లేబర్ వెల్పర్ డైరెక్టర్ విశ్వనాథ నాయుడు కడ అడ్వైజర్ సభ్యులు రాజకుమార్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు రాజ గోపాల్, గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, గుడిపల్లి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాబు, శాంతిపురం మండలం పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చొరవతోనే విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

**కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 500 మందికి పైగా నియామకాలు**

**సీఎం సూచనల మేరకు విద్యుత్ కొనుగోళ్లు గణనీయంగా తగ్గించాం**

**విద్యుత్ కొనుగోళ్లు పై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు**

**-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**తిరుపతి, మనం న్యూస్::** విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల ప్రక్రియ కొనసాగుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 18 మంది లబ్దిదారులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు రాష్ట్ర విద్యుత్ శాఖలో 500కు పైగా కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చొరవతోనే ఈ నియామకాలు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కుటుంబాలను ఆదుకోవడం లక్ష్యంగా ఈ కారుణ్య నియామకాలు అమలు చేస్తున్నామని, అర్హులైన వారికి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... తాను విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎక్కువ మంది కారుణ్య నియామకాల కోసం తన వద్దకు వచ్చే వారని గుర్తు చేశారు. కొందరికి వయో పరిమితిలో బేధాలు ఉండటంతో ఈ విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. సీఎం కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కారుణ్య నియామకాల విషయంలో వయస్సు, ఎక్కువ అయినా తక్కువ అయినా., వయో పరిమితికి సడలింపు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 500పైనే కారుణ్య నియామకాలు చేపట్టగా, అందులో సుమారు 30 మందికి ప్రత్యేక అనుమతులు ఇచ్చామన్నారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పనులు మరింత వేగవంతం కావడానికి అవసరమైన ఉద్యోగుల నియామకం విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి తెలిపారు. త్వరలోనే ఏఈ స్థాయిలో శాఖాపరమైన నియామకాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

**సీఎం చంద్రబాబు ప్రత్యేక అభిమానంతో...**

పగలూ, రాత్రీ తేడా లేకుండా విధి నిర్వహణలో పాల్గొనే విద్యుత్ శాఖ ఉద్యోగులన్నా, ఆ శాఖన్నా.., సీఎం చంద్రబాబుకు ప్రత్యేక అభిమానమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అందుకే కారుణ్య నియామకాల విషయంలో ప్రత్యేక అనుమతులు ఇచ్చారని తెలిపారు. విద్యుత్ ప్రమాద బాధితుల విషయంలోనూ తప్పొప్పులను బేరీజు వేసుకోకుండా ఎంతో సానుకూల దృక్పథంతో పరిహారం అందిస్తున్నట్లు చెప్పారు. తుఫానుల సమయంలో ఎస్పీడీసీఎల్ నుంచి వచ్చిన 1500 మంది సిబ్బంది గోదావరి, విశాఖ జిల్లాల్లో ప్రాణాలకు తెగించి విశేష సేవలందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. విపత్కర పరిస్థితుల్లో 12,000 కొత్త విద్యుత్ స్తంభాలు మార్చి.. 24 గంటల్లోనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం ఎంతో గొప్ప విషయమన్నారు. సీఎం చంద్రబాబు పాలన అనుభంతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల రాకతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కూడా గణనీయంగా పెరిగిందన్నారు. డిమాండ్ కు తగినట్టుగా విద్యుత్ శాఖ కూడా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి నమోదు చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి సూచనలతోనే విద్యుత్ కొనుగోళ్లను కూడా తగ్గించామన్నారు. ప్రజల్లో 94 శాతం సంతృప్త స్థాయి ఉండేలా విద్యుత్ శాఖ పనితీరు ఉండాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిన వైసీపీ ప్రభుత్వం ఆ ఛార్జీలను ప్రజలతో కట్టించారని మంత్రి విమర్శించారు. లాభాల్లో ఉన్న విద్యుత్ శాఖను విధ్వంసం చేసిన వైసీపీకి విద్యుత్ శాఖ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తేల్చి చెప్పారు.

**పూతలపట్టు నియోజకవర్గంలో ఉచిత సోలార్ రూఫ్ టాప్ యూనిట్ల ప్రారంభం....**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని ఆకనంబట్టు ఎౘ ప్రాంతంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే ఎస్సీ, ఎస్టీ వినియోగదారులందరికీ సుమారు రూ.1.25 లక్షల విలువైన 2 కేవీ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలోనే 4,200 ఇళ్లకు ఉచిత సోలార్ బిగిస్తున్నామని దీనికి సుమారు రూ.52 కోట్లకుపైగా ఖర్చు అవుతుందన్నారు. పూతలపట్టులోనే రూ.175 కోట్ల ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయన్నారు. సుమారు రూ.77 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయని చెప్పారు. విద్యుత్ శాఖ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులతో ప్రజలకు, ప్రభుత్వానికి కూడా లాభమేనన్నారు. రాబోయే మూడు, నాలుగు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 6 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. పీఎం కుసుమ్ ద్వారా రైతులకు కూడా 9 గంటల సోలార్ విద్యుత్ అందిస్తామని మంత్రి చెప్పారు. వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్ లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేస్తామని వెల్లడించారు. లోడ్ తగ్గించేందుకు, లో ఓల్టేజ్ లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఎస్పీడీసీఎల్ పరిధిలో 65 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఈఆర్సీ అనుమతులు తీసుకున్నామన్నారు.

**దేశం మొత్తం ట్రూ అప్... ఏపీలోనే ట్రూ డౌన్...**

దేశం మొత్తం ట్రూ అప్ ఛార్జీలను వసూలు చేస్తున్నా., ఏపీలో ట్రూ డౌన్ చేసి ప్రజలపై భారం లేకుండా చేశామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచ వద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. అవకాశాన్ని బట్టి ఛార్జీలను తగ్గించాలని చెప్పారన్నారు. ఖర్చు తగ్గించుకుంటే ప్రజలపై భారాలు తగ్గుతాయన్న ముఖ్యమంత్రి సూచనలతో ముందుకు వెళు _న్నామన్నారు. లోడ్ ఉన్న ప్రాంతాల్లో లో ఓల్టేజ్ లేని., నాణ్యమైన విద్యుత్ అందించడానికి రూ.6 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా సబ్ స్టేషన్లు నిర్మిస్తుండటంతో పాటు కొత్త లైన్లు వేస్తున్నామన్నారు. ఆర్థికపరమైన అడ్డంకులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చామన్నారు. రూ.34,000 కోట్లు సంక్షేమ పెన్షన్ల కోసమే ఖర్చు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే కొత్త పెన్షన్లు కూడా అందిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యార్థులకు ఒకే రోజు రూ.10,000 కోట్లకుపైగా తల్లికి వందనం ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. శ్రీసిటీతో పాటు శ్రీకాళహస్తిలోనూ సబ్ స్టేషన్లు ప్రారంభించామన్నారు. అదే విధంగా పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళెంలో 132 కేవీ సబ్ స్టేషన్ కు 5 ఎకరాల భూమి కావాలని, భూమి అందుబాటులోకి వచ్చిన వెంటనే సబ్ స్టేషన్ నిర్మిస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

**రూఫ్ టాప్ సోలార్ కు ప్రోత్సాహం**

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గంలోని ఆకనంబట్టు గ్రామంలో రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ప్రారంభించిన కార్యక్రమంలో సీఎండి మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసమే 'డయల్ యువర్ సిఎండి', 'కరెంటోళ్ళ జనబాట' 'పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక' లాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులు తమ ప్రాంతాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, కంచెలేని ట్రాన్స్ఫార్మర్లు తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా అవసరమైన ప్రాంతాల్లో ఆర్డిఎస్ఎస్ పథకం కింద అభివృద్ధి పనులను చేపడుతున్నామని వివరించారు. ఫీడర్ సోలరైజేషన్ ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, రైతులకు మరింత మెరుగ్గా పగటిపూట 9 గంటల విద్యుత్తును సరఫరా చేస్తామని తెలిపారు.

అంతకుముందు ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రాష్ట్ర ఇంధన శాఖా మాత్యులు గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా జరిగిన కారుణ్య నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో సిఎండి మాట్లాడుతూ ఉద్యోగుల సమిష్టి కృషి కారణంగానే వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించగలుగు తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో కారుణ్య నియామకాల కింద 169 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించామన్నారు. ఉద్యోగులు మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తూ సంస్థను మరింత అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు కే. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, కె. రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె రమణాదేవి, ఎన్. శోభా వాలెంటీనా, కె. ఆదిశేషయ్య, ఎస్. రమణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కే. జనార్దన్ నాయుడు, జాయింట్ సెక్రటరీ ఎం. గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ తో పాటు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యం

**ఎపిఎస్పిడిసిఎల్ లో ముగ్గురు ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు**

**తిరుపతి, ఏప్రిల్ 23, మనం న్యూస్:** ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని కడప సర్కిల్, పులివెందుల డివిజన్ లో విద్యుత్ టవర్ల నిర్మాణ పనుల్లో ఉన్నతాధికారుల ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శ్రీనివాసులు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీకాంత్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. మురళీ కృష్ణలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంతోపాటు పనులను నిర్వహించిన ఎన్ జెఆర్ కన్స్ట్రక్షన్స్ నుంచి రూ.15.95 లక్షలను రికవరీ చేయాలని ఆదేశిస్తూ ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కపడ సర్కిల్, పులివెందుల డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన సందర్భంలో వై. శ్రీనివాసులు (ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాయుడుపేట డివిజన్, తిరుపతి సర్కిల్), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన జె. శ్రీకాంత్ (ప్రస్తుతం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ సబ్-డివిజన్, మైదుకూరు), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన ఎన్. మురళీ కృష్ణ (ప్రస్తుతం ఎఇఇ/టెక్నికల్, కన్స్ట్రక్షన్ డివిజన్, అనంతపురం)లు కడప జిల్లా, పులివెందులలో రోడ్డు విస్తరణ కోసం చేపట్టిన పనుల్లో భాగంగా 11కెవి, ఎల్ టి లైన్లను మార్చేందుకు వీలుగా జీఐ టవర్ల ఏర్పాటులో అవకతవకలు జరిగినట్లు రాష్ట్ర విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ నివేదికలో పేర్కొన్నారు. టవర్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ ఆమోదించిన 3.198 మెట్రిక్ టన్నుల జిఐ టవర్లను వినియోగించాలనే సూచనలను విస్మరించి, తెలికైన 1.84 మెట్రిక్ టన్నుల జిఐ టవర్లను వినియోగించడం జరిగింది. ఈ మొత్తం పనుల్లో 13.58 మెట్రిక్ టన్నుల ఉక్కు వినియోగాన్ని తగ్గించి టవర్ల నిర్మాణాన్ని చేపట్టారు. అయినప్పటికీ పూర్తి బరువును కలిగిన టవర్లను నిర్మించినట్లు బిల్లులను రూపొందించి, బిల్లుల చెల్లింపునకు సిఫార్సు చేశారు. తద్వారా సంస్థకు రూ.15.95 లక్షలు నష్టం వాటిల్లినట్లు నివేదికలో పేర్కొన్నారు. రాష్ట్ర విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ నివేదిక ఆధారంగా ఈ పనుల్లో ప్రమేయం వున్న ముగ్గురు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సిందిగా సిఫార్సు చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీకాంత్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. మురళీ కృష్ణలపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా చార్జ్ షీట్ ను జారీ చేశారు. అంతేకాకుండా ఈ పనులను చేపట్టిన ఎన్ జెఆర్ కన్స్ట్రక్షన్స్ నుంచి రూ.15.95 లక్షలను రకవరీ చేయాల్సిందిగా ఉత్తులు జారీ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేరండి.. ఇంటింటా తిరిగి ఉపాధ్యాయుల అవగాహన కార్యక్రమం

**శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 23,మనం న్యూస్:**శ్రీకాళహస్తి రూరల్ మండలం: బి.వి.పురం పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు విద్యాశాఖ ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఎండ వేడిని లెక్కచేయకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో కూడా ఉపాధ్యాయులు విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, టైలు, బూట్లు, "తల్లికి వందనం" వంటి



పథకాల ద్వారా విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అదనంగా, ఉత్తీర్ణత శాతం మరియు మార్కులను పెంచేందుకు పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బి.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయ బృందం, ప్రగతి స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్, కో-కన్వీనర్ రామచంద్ర, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.మేళచూరుకుంటిపూడి, ఎల్లంపల్లి, బాపనపల్లి, బ్రాహ్మణపల్లి, వాగివేడు తదితర గ్రామాల్లో ఇంటింటా తిరిగి విద్యార్థులను పాఠశాలలో చేర్పించే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.




# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

**పుత్తూరు ఏప్రిల్ 23 మనం న్యూస్** :పుత్తూరు పట్టణంలోని వెంకట పెరుమాల్ ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో గురువారం మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పుత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నుండి సుమారు 300 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ నాగేంద్రబాబు మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణ, మహిళల చట్టపరమైన హక్కులు, బాలలపై లైంగిక దుర్వినియోగం నివారణ, బాల్య వివాహాల అరికట్టడం, గృహ హింస వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల భద్రత, శుభ స్పర్శఅశుభ స్పర్శ (గుడ్ టచ్బ్యాడ్ టచ్), ఆన్లైన్ ఆటల వల్ల కలిగే ప్రమాదాలు, రుణ యాప్ మోసాలు, హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల వ్యతిరేక చర్యలు, విద్య ప్రాధాన్యతపై వివరించారు.మహిళలు తమ భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సహాయ సేవలు, అందుబాటులో ఉన్న సహాయక వ్యవస్థలపై పోలీసులు సమగ్రంగా వివరించారు. సురక్షితమైన, అవగాహనతో కూడిన సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని ఈ కార్యక్రమం లక్ష్యంగా నిర్వహించబడినట్లు ఎస్ఐ తెలిపారు.

# పందులతో మెదడువాపు ప్రమాదం వెటర్నరీ డాక్టర్ మంజుల

**ఎట్టకేలకు మండల్ మీట్ లో ప్రోటో కాల్ పాటించిన అధికారులు**



**పిచ్చాటూరు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** గ్రామాల్లో పందులు సంచారంతో ప్రమాదకరమైన మెదడువాపు వ్యాది బారిన పడే ప్రమాదం ఉంది అని వెటర్నరీ డాక్టర్ మంజుల తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రేఖ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ ఆ శాఖ నుండి అందిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కొత్తూరు గ్రామం తో పాటు ఆరనియర్ రిజర్వాయర్ పరిస రాల్లో సంచరిస్తున్న పందులకు కూడా టీకాలు వేయించాం అన్నారు. పందులతో జీవనం గడుపుతున్న సంచార తెగలవారికి వాటి వల్ల జరిగే అనర్థాలపై కౌన్సిలింగ్ ఇప్పించాల్సిన అవసరం ఉందని ప్రజా ప్రతినిధులు అధికారులకు తెలిపారు. ఎంఈఓ 2 యుగంధర్ రాజు మాట్లాడుతూ హై స్కూల్ ఆవరణంలో నిర్మించిన ప్రహరీ నిర్మాణం రాష్ట్రంలోనే అత్యంత పెద్దది 9:30 ఎకరాల విస్తీర్ణానికి ప్రహరీ పూర్తి చేయడం ఎంపీడీవో మహమ్మద్ రఫీ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే వేసవి సెలవులు విద్యార్థులకు బావులు చెరువులకు కొలనులకు దూరంగా ఉంచేట్లు తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. ఈత సరదా కోసం వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. అంగన్వాడీలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ బజావతి తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమైక్యంగా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను మండలంలో పరుగులు తీసేందుకు దృష్టి సా రిద్దామని ఎంపీపీ రేఖ పిలుపునిచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రోటోకాల్ నిబంధనను కచ్చితంగా పాటించారు. దీంతో ప్రజా ప్రతినిధులు అధికారులు మాత్రమే సమావేశానికి హాజరు కాగా ప్రజా ప్రతినిధుల పతులు, సుతులు మీటింగ్ హాల్ బయటే గడపాల్సి వచ్చింది. కార్యక్రమంలో జడ్పిటిసి విష్ణు ప్రియ, ఎంపీడీవో,ఎస్సై , వ్యవసాయాధికారి సంజీవరెడ్డి ,ఎంపీటీసీలు, అధికారులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం




**కురబలకోట, ఏప్రిల్ 23, మనం న్యూస్ :** :మదనపల్లిలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ కె. రంగనాయకులు తెలిపారు. ఇక్కడ విద్యార్థులకు పూర్తిగా ఉచిత వసతి, పోషకాహారం, యూనిఫాం, పుస్తకాలు, ఉత్తమ బోధన అందించబడుతాయని చెప్పారు. 3వ తరగతికి 40 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో ఎస్.టి 32, ఎస్.సి 5, బీసీ 2, ఓసీ 1 సీటు ఉన్నాయి. అదేవిధంగా 4వ తరగతి 36 సీట్లు, 5వ తరగతి 32 సీట్లు, 6వ తరగతి 25 సీట్లు, 7వ తరగతి 21 సీట్లు, 8వ తరగతి 19 సీట్లు, 9వ తరగతి 22 సీట్లు ఉన్నాయని వెల్లడించారు. గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలు, వ్యక్తిత్వ వికాసంలో కూడా ముందుంటారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని విని యోగించుకుని తమ భవిష్యత్తును ఉత్తమంగా నిర్మించుకోవాల్సిందిగా కోరారు. దరఖాస్తులు మే 20వ తేదీ లోపు సమర్పించాలన్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు 9490601554, 9493800272 నంబర్లను సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. పేద పిల్లల కలలకు రెక్కలు ఇచ్చే ఈ ఎస్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందడం ద్వారా వారి జీవితంలో కొత్త వెలుగులు నిండ గలవని తెలిపారు

# ఆమె సేవలు అమోహం

**ఎం ఈ ఓ హేమలత**

**తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యాయుల**

**పదవీ విరమణ సన్మాన సభ**





**రామసముద్రం, ఏప్రిల్ 23 మనం న్యూస్** :రామసముద్రం మండల కేంద్రంలోని తూర్పు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమ లత గురువారం పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన విద్యాశాఖ అధికారిని హేమలత మాట్లాడుతూ,1989 ఆగస్టు 13న ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన ఆమె దాదాపు 37 ఏళ్లపాటు నిరంతరాయంగా సేవలందిస్తూ విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించారు. పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హేమలతను శాలువాతో సత్కరించి, పూలమాలలతో ఘనంగా అభినందించారు. విద్యార్థులు, సహోద్యోగులు భావోద్వేగంతో ఆమె సేవలను స్మరించుకున్నారు.అనంతరం హేమలత ఉపాధ్యాయుల సమస్యలపై యు టి ఎఫ్ అధ్యక్షు రాలిగా అందించిన ఆమె సేవలను కొనియాడారు. క్రమశిక్షణ, అంకితభావం గల ఉపాధ్యాయులు సమాజ నిర్మాణానికి పునాది అని పేర్కొన్నారు.అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, ఆమెను దుస్సాలువతో సన్మానించారు,కుటుంబ సభ్యులు, సహోద్యోగులు హేమలత ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

# తిరుమలలో శ్రీ పద్మావతి పరిణయోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి







**తిరుమల, ఏప్రిల్ 23,మనం న్యూస్:** తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో ఏప్రిల్ 25వ తేదీ నుండి మూడు రోజుల పాటు జరగనున్న శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలకు టిటిడి ఏర్పాట్లు పూర్తి చేసింది.టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో పరిణయోత్సవ మండపాన్ని దశావతారం, అష్టలక్ష్ముల వంటి ఆధ్యాత్మిక రూపాలతో దాదాపు 100 మంది నిపుణులు అలంకరిస్తున్నారని టిటిడి ఉద్యానవన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. పూణేకు చెందిన శ్రీ వేంకటేశ్వర రిలీజియస్ చారిటబుల్ ట్రస్ట్ రూ.30 లక్షలతో వేదికను వైభవంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు.మూడురోజులపాటు జరగనున్న ఈ వేడుకలో తొలిరోజు శ్రీ మలయప్పస్వామివారు గజవాహనంపై, రెండవరోజు అశ్వవాహనంపై, చివరిరోజు గరుడవాహనంపై వేంచేపు చేస్తారు. మరోపక్కఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణమహోత్సవం కన్నులపండుగగా నిర్వహిస్తారు.

# రాజకీయ విరామం తీసుకోవాల్సిన సమయం వచ్చింది

**మల్లికార్జున ఖర్గేపై రామచందర్ రావు సెటైర్లు**

**ఖర్గే రాహుల్ గాంధీ కనుసన్నల్లో నడుస్తున్నాడన్న రాంచందర్ రావు**

**వయసు రీత్యా రిటైర్మెంట్ తీసుకోవడం బెటర్ అని ఎద్దేవా**

**కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య**



ఎన్నికల వేళ రాజకీయ విమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో, కేంద్ర ఎన్నికల సంఘం ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామంపై తెలంగాణ బీజేపీ నేత రాంచందర్ రావు తీవ్రంగా స్పందించారు. ఖర్గే గా తన సొంత నిర్ణయాలతో కాకుండా, పూర్తిగా రాహుల్ గాంధీ కనుసన్నల్లోనే నడుస్తున్నారని ఆయన ఆరోపించారు. వయసు రీత్యా ఆయన రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవడం ఉత్తమమని, ఆయన చేసే ప్రతి తప్పుడు ప్రకటనకు రాహుల్ గాంధీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజలే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు.మరోవైపు, నేడు పశ్చిమ బెంగాల్ లోక్‌సభ తొలి దశతో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. బెంగాల్ ఓటర్లు ఎటువంటి భయం లేకుండా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాంచందర్ రావు కోరారు. ఎన్నికల సంఘం అక్కడ పటిష్ఠమైన భద్రత కల్పించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మే 4న వెలువడబోయే ఫలితాలు ఈ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీకి

# రాజమండ్రి సమీపంలో పులి సంచారం

**ధ్రువీకరించిన అటవీశాఖ**

**రాజమండ్రి సమీపంలోని పాండవుల మెట్టపై పులి సంచారం**

**పులి అడుగుజాడలను గుర్తించి నిర్ధారించిన అటవీశాఖ అధికారులు**

**చుట్టుపక్కల గ్రామాల ప్రజల్లో తీవ్ర భయాందోళనలు**

**పశువులను మేతకు తీసుకురావద్దని, రాత్రుళ్లు ఒంటరిగా తిరగవద్దని హెచ్చరిక**

**పులి కదలికలపై నిఘా ఏర్పాటు**



పెద్దపులి సంచారం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి ప్రాంతంలోని గ్రామీణ ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. రాజమండ్రి సమీపంలోని కోరుకొండ మండలం, కాపవరం గ్రామ పరిధిలో ఉన్న పాండవుల మెట్టపై పెద్ద పులి సంచారంపై వదంతులు వ్యాపించాయి. కొన్ని రోజులుగా వినిపిస్తున్న వదంతులకు తెరదించుతూ, అటవీశాఖ అధికారులు ఈ ప్రాంతంలో పులి ఉనికిని అధికారికంగా ధ్రువీకరించారు. మెట్ట ప్రాంతంలో పులి అడుగుజాడలను గుర్తించామని, దాని కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని వారు వెల్లడించారు.అటవీశాఖ ప్రకటనతో కాపవరం సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా పొలాలకు వెళ్లే రైతులు, పశువుల కాపరులు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. చీకటి పడితే పులి గ్రామాల్లోకి ఎక్కడ ప్రవేశిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. తమకు రక్షణ కల్పించాలని వారు అధికారులను కోరుతున్నారు.ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. పశువులను మేత కోసం అటవీ ప్రాంతం వైపు గానీ, మెట్టపైకి గానీ తోలుకెళ్లవద్దని స్పష్టం చేశారు. రాత్రి సమయాల్లో ఎవరూ ఒంటరిగా బయటకు రావద్దని సూచించారు. పులి ఎక్కడైనా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని, దానికి హాని తలపెట్టవద్దని కోరారు. ప్రస్తుతం అటవీ సిబ్బంది ఆ ప్రాంతంలో నిరంతరం గస్తీ కాస్తూ, పులి కదలికలను పర్యవేక్షిస్తున్నారు.

# భారత్, చైనాలపై వివాదాస్పద వ్యాఖ్యలను రీపోస్ట్ చేసిన ట్రంప్

**అమెరికన్ రేడియో హోస్ట్ మైఖేల్ సావేజ్ రాసిన లేఖతో చెలరేగిన వివాదం**

**భారతీయులను 'ల్యాప్‌టాప్‌లతో ఉన్న గ్యాంగ్‌స్టర్లు'గా అభివర్ణించిన సావేజ్**

**అమెరికాలో పుట్టుకతో పౌరసత్వం ఇచ్చే చట్టంపై తీవ్ర వ్యతిరేకత**

**ట్రంప్ చర్యతో జాత్యహంకార వ్యాఖ్యలకు మద్దతు పలికినట్లు విమర్శలు**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. భారత్, చైనా వంటి దేశాలను "నరక కూపాలు" (ప్రవశ్రీశ్రీ-ప్రశ్రీశ్రీవం) అని సంబోధిస్తూ, అక్కడి వలసదారులపై జాత్యహంకార వ్యాఖ్యలు చేసిన ఒక పోస్టును ఆయన తన 'ట్రూత్ సోషల్' మీడియా ఖాతాలో రీపోస్ట్ చేశారు. ఈ చర్యతో ఆయనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అమెరికన్ రేడియో హోస్ట్ మైఖేల్ సావేజ్ రాసిన ఈ పోస్టులో అమెరికాలో పుట్టుకతో పౌరసత్వం (ఎఅత్రీప్త్రతీఅస్త్రప్త్ర ఎశ్ఆఓవఅంప్త్రఅజూ) కల్పించే చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరిచారు. భారత్, చైనా వంటి దేశాల నుంచి ప్రజలు గర్భంతో ఉన్న తొమ్మిదో నెలలో అమెరికాకు వచ్చి పిల్లల్ని కంటున్నారని, తద్వారా ఆ పిల్లలు తక్షణమే అమెరికా పౌరులుగా మారుతున్నారని ఆయన ఆరోపించారు. "ఇక్కడ పుట్టిన బిడ్డ తక్షణమే పౌరుడు అవుతాడు. ఆ తర్వాత వాళ్లు చైనా, భారత్ లేదా భూమిపై ఉన్న మరో నరక కూపం నుంచి తమ పూర్తి కుటుంబాన్ని ఇక్కడికి తీసుకొస్తారు" అని సావేజ్ తన లేఖలో రాశారు.అంతటితో ఆగకుండా భారత్, చైనా నుంచి వచ్చిన వలసదారులను "ల్యాప్‌టాప్‌లతో ఉన్న గ్యాంగ్‌స్టర్లు" అని అభివర్ణించారు. "ఈ దేశానికి మాఫియా కుటుంబాలు చేసిన నష్టం కంటే వీరే ఎక్కువ చేశారు. మన జెండాను అవమానించారు. మనల్ని దోచుకున్నారు" అంటూ తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు. కాలిఫోర్నియాలోని టెక్ కంపెనీలలో భారతీయులు, చైనీయుల ఆధిపత్యం పెరిగిపోయిందని, శ్వేతజాతీ యులకు ఉద్యోగాలు దొరకడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.ట్రంప్ ఈ లేఖను పోస్ట్ చేయడానికి ఒక రోజు ముందు, అమెరికా మినహా ప్రపంచంలో ఏ దేశంలోనూ పుట్టుకతో పౌరసత్వం ఇచ్చే విధానం లేదని ఓ ఇంటర్వ్యూలో తప్పుడు ప్రకటన చేశారు. వాస్తవానికి అమెరికా పొరుగు దేశాలైన కెనడా, మెక్సికో సహా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 36 దేశాల్లో ఆ గడ్డపై పుట్టిన వారికి పౌరసత్వం కల్పించే విధానం అమల్లో ఉంది. ఇప్పుడు సావేజ్ రాసిన జాత్యహంకార లేఖను ట్రంప్ స్వయంగా పంచుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది.

# కల్లులో కల్తీకి డ్రగ్స్.. హైదరాబాద్‌లో రూ.17 కోట్ల మత్తుపదార్థాలు సీజ్!

**హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించిన ఎన్‌సీబీ**

**మౌలాలిలో రూ.17.40 కోట్ల విలువైన అల్ప్రజోలామ్ స్వాధీనం**

**కల్లులో కల్తీ చేసేందుకు డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు వెల్లడి**

**ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు**



హైదరాబాద్ నగరంలో సంచలనం రేపిన భారీ డ్రగ్స్ రాకెట్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) అధికారులు ఛేదించారు. మౌలాలి పారిశ్రామిక వాడలోని ఓ కెమికల్ యూనిట్ ముసుగులో అక్రమంగా డ్రగ్స్ తయారు చేస్తున్న కేంద్రాన్ని గుర్తించి మెరుపుదాడి చేశారు. ఈ ఆపరేషన్‌లో సుమారు రూ.17.40 కోట్ల విలువైన 69.6 కిలోల అల్ప్రజోలామ్ అనే మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.ఎన్‌సీబీ అధికారుల కథనం ప్రకారం, మౌలాలిలోని ఓ పారిశ్రామిక యూనిట్‌లో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు అందిన పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. అక్కడి రెండు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో దాచి ఉంచిన అల్ప్రజోలామ్‌ను గుర్తించారు. వేసవిలో కల్లుకు ఉండే అధిక డిమాండ్‌ను లక్ష్యంగా చేసుకుని, కల్లులో కల్తీ చేసేందుకు ఈ డ్రగ్స్‌ను భారీ ఎత్తున తయారు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కల్తీ కల్లు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.అరెస్ట్ అయిన ముగ్గురిలో డ్రగ్స్ తయారీలో నైపుణ్యం ఉన్న కెమిస్ట్, ముడి పదార్థాలు సరఫరా చేసే వ్యక్తి, తయారైన డ్రగ్స్‌ను స్వీకరించే వ్యక్తి ఉన్నట్లు ఎన్‌సీబీ అధికారులు తెలిపారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ డ్రగ్స్ నెట్‌వర్క్ వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు, రాష్ట్రంలో ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

# ఏప్రిల్ 25న బాధ్యతలు స్వీకరించనున్న ఏపీ హైకోర్టు కొత్త సీజే జస్టిస్ లిసా గిల్

**ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ నియమితులు**

**రేపు పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్**

**ఏప్రిల్ 25న బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ లీసా గిల్**

**సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లీసా గిల్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నిన్న అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనుండటంతో, ఏప్రిల్ 25న జస్టిస్ లీసా గిల్ బాధ్యతలు స్వీకరిస్తారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 217 (1) ప్రకారం రాష్ట్రపతి ఈ నియామకాన్ని ఆమోదించారు. సుప్రీంకోర్టు కొలీజియం ఫిబ్రవరి 26న జస్టిస్ లీసా గిల్ పేరును ఏపీ హైకోర్టు సీజే పదవికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.జస్టిస్ లీసా గిల్ గతంలో పంజాబ్ అండ్ హరియాణా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. సుప్రీంకోర్టు కొలీజియం కొత్తగా ప్రవేశపెట్టిన విధానం ప్రకారం, ఆమెను మార్చి నెలలోనే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేశారు. కాబోయే ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించేలోపు అక్కడి కోర్టు పరిపాలన వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ విధానాన్ని



## సాదారణ తనిఖీ లో భాగంగా గుడిపాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ వెంకటనారాయణ.





**తిరుపతి, మనం న్యూస్:** స్టేషన్ పరిశర ప్రాంతాలు పరిశీలించిన డి.ఎస్పీ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎస్పీ గుడిపాల పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు ముఖ్యమైన సూచనలు అందించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉండటంతో, ఈ ప్రాంతంలో ఎప్పటికప్పుడు పహారా విధులు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు మరియు చట్టవిరుద్ధ రవాణా కార్యకలాపాలపై కఠిన పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.అలాగే, సరిహద్దు గ్రామాల్లో జరుగుతున్న భూ తగాదాలు, అక్రమ మద్యం రవాణా, గంజాయి తరలింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ సమాచారం వచ్చిన వెంటనే ాూా గారికి తెలియజేయాలని సూచించారు.మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు సైబర్ క్రైమ్‌ల గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని డి.ఎస్పీ గారు సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి, ఫిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో వినాలి అని సిబ్బందికి సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, స్టేషన్ రికార్డులను క్రమబద్ధంగా మరియు క్షుణ్ణంగా నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బంది తమ విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతతో వ్యవహరించాలని, విజిబుల్ పోలీసింగ్‌ను మరింతగా పెంచి ప్రజల్లో నమ్మకం కలిగించేలా పని చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, గుడిపాల ఎస్.ఐ. రామ్మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**పుత్తూరు ఏప్రిల్ 23 మనం న్యూస్ :** పుత్తూరు పట్టణం స్వామి వీధి శ్రీ చైతన్య పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత ఘనంగా ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏజిఎం డాక్టర్ జి సురేష్, విద్యార్థులను అభినందిస్తూ క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ వి. శరవణ మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దుస్తులు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేసి విద్యార్థులను సత్కరించారు. జోనల్ డీన్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు సాధనను ప్రశంసిస్తూ ఉపాధ్యాయులు అంకిత భావాన్ని కొనియాడారు. సి బ్యాచ్ ఇన్చార్జి రూపవాణి మాట్లాడుతూ తల్లిదండ్రు సహకారం వల్లే విద్యార్థులుఈ స్థాయికి చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కోఆర్డినేటర్ బాలాజీ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇంచార్జ్, ప్రైమరీ ఇంచార్జ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఘోరం.. లారీ ఢీకొని కాలువలో పడిన కారు

**యువకుడు మృతి**



**పుత్తూరు ఏప్రిల్ 23 మనం న్యూస్** :తిరుపతిచెన్నై జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున సుమారు 1 గంట సమయంలో పుత్తూరు మండలం తైమాంబపురం గ్రామ పరిధిలోని పిల్లారిపట్టు క్రాస్‌రోడ్ సమీపంలోని కల్వర్టు వద్ద జరిగింది.పోలీసుల వివరాల ప్రకారండ తిరుపతి నుండి పుత్తూరు వైపు వస్తున్న మారుతి సుజుకి బ్రీజా కారు (ఏపీ04ఏఎన్0009)ను, అదే దిశలో నిర్లక్ష్యంగా నడుపుతున్న ఏపీ39టీయూ4489 నంబర్ గల లారీ ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న రక్షణ గోడను ఢీకొని కాలువలో పడిపోయి పూర్తిగా ధ్వంసమైంది.ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న యువకుడు ప్రముఖ లాయర్ సంజీవి కుమారుడు ఎం. ధర్మ తేజ (22) తలకు, శరీరానికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న పూర్ణచంద్ర, పవన్ సాయి, చరణ్ తేజ్ అనే యువకులు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.మృతుడి తల్లి ఎం. కవిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, లారీ డ్రైవర్‌పై దర్యాప్తు చేపట్టారు.

## నీరు కలుషితం కాకుండా పాడైన బోర్లు తొలగించండి.

**ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.**







**తిరుపతి** : మరమ్మత్తులకు గురైన బోర్లలోని కలుషిత నీరు తాగడం వలన రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, వాటిని తొలగించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 39, 41 వార్డులు చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ లో ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మురుగునీటి కాలువలు, రోడ్డు సరిగా లేవని, త్రాగునీరు సరిగా రావడం లేదని, పాడైపోయిన బోర్లను తీసివేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాడైన బోర్లను మరమ్మతులు చేసినా నీటి కలుషితం వలన రోగాలు వస్తాయని, వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు ప్రజలకు సరిపడేన్ని, ఒక నిర్థిష్ట సమయంలో సరఫరా చేయాలని తెలిపారు. కాలువలు, రోడ్లు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ వెంకట ప్రసాద్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, ఆర్.ఐ.నరేష్ తదితరులు ఉన్నారు.